# రాష్ట్రవ్యవసాయ యాజమాన్య
# మరియు
# విస్తరణ శిక్షణా సంస్థ
# (SAMETI)

EMPTY PAGE

# రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణ శిక్షణా సంస్థ (సమేటి)

'సమేటి' అనేది సోసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం 1860 క్రింద నమోదు చేయబడి, వ్యవసాయ సిబ్బంది శిక్షణా సంస్థ (ASTI)గా ఉన్న ఈ సంస్థ మరింత ఉన్నతంగా విస్తరించబడి 2000 సంవత్సరం నుండి స్వతంత్ర సంస్థగా పనిచేయుచున్నది. ప్రస్తుతం ఈ సంస్థ గుంటూరులోని గోరంట్లలో ఉంది.

## సంక్షిప్త చరిత్ర:

సమేటిని మొదట 1966వ సంత్సరంలో సస్యరక్షణ శిక్షణా కేంద్రం (ప్లాంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ సెంటర్ – పి.పి.టి.సి)గా స్థాపించబడింది. తరచుగా సంభవిస్తున్న చీడపీడల బాధలను తొలగించే ఉద్దేశ్యంతో, నూతన వ్యవసాయ సమాచారంతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరణా సిబ్బందికి అందించడం దీని లక్ష్యం. క్షేత్రస్థాయి సిబ్బందికి, వివిధ రకాల చీడపీడల మరియు వ్యాధులను గుర్తించి, పరిశీలించుటలో శిక్షణ ఇచ్చుట దీని మరొక లక్ష్యం. కనుక 1976వ సంవత్సరంలో దీనిపేరు 'సస్యరక్షణ మరియు చీడపీడల పర్యవేక్షణకై రాష్ట్ర సంస్థ'గా మార్చబడినది.

తరువాతి కాలంలో మృత్తికా సంరక్షణ శిక్షణా కేంద్రం (సాయిల్ కన్సర్వేషన్ ట్రైనింగ్ సెంటర్), హైదరాబాద్‌ను ఈ సంస్థలో విలీనమైనది. అందువలన ఈ సంస్థపేరు 1989వ సంవత్సరంలో వ్యవసాయ సిబ్బంది శిక్షణా సంస్థ (అగ్రికల్చరల్ స్టాఫ్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ (ASTI)– అస్తి)గా మార్చబడినది. ఈ సంస్థ వ్యవసాయ కమిషనర్ మరియు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ వారి నిర్వహణా అధికారం క్రింద పనిచేసినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 'అస్తి' సంస్థ హోదాను, సామర్థ్యాన్ని పెంచుటకై నిర్ణయించినది. రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణా శిక్షణా సంస్థ (సమేటి) అనే స్వతంత్ర సంస్థను రూపొందించింది. ఇది వ్యవసాయం, ఉద్యాన శాఖ, పాడిపరిశ్రమ మరియు ఇతర అనుబంధ శాఖల మధ్యస్థాయి సిబ్బందియొక్క మానవ వనరుల అభివృద్ధి మరియు శిక్షణా అవసరాలను తీర్చే లక్ష్యంతో పనిచేస్తుంది. అంతేగాక వివిధ జిల్లాల్లోని ఆత్మ సిబ్బందిని కూడా విస్తరణ సంస్కరణల క్రింద తగిన శిక్షణలను ఇస్తుంది. ఈ సంస్థ జనరల్ మరియు ఎగ్జిక్యూటివ్ సంస్థలచే నిర్వహించబడును. ఈ సంస్థకు ఒక సంచాలకులు (వ్యవసాయ అదనపు సంచాలకుల హోదాలో) అధిపతిగా ఉండి, ఆయన క్రింద సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు వ్యవసాయ అధికారులు మరియు ఇతర కార్యక్రమాల సిబ్బంది సహకారంతో పనిచేయుదురు.

## సమేటి యొక్క ఉద్దేశ్యాలు మరియు లక్ష్యాలు :

- వ్యవసాయ మరియు దాని అనుబంధ శాఖల విస్తరణ అధికారులకు, విస్తరణ నిర్వహణకు అవసరమైన సహాయాన్ని అందించుట.
- వ్యవసాయ మరియు తత్సంబంధిత శాఖలకు, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయములకు మరియు వ్యవసాయ రంగంలోని ప్రముఖ ప్రాంతీయ మరియు జాతీయ స్థాయి సంస్థలకు మధ్య సక్రమమైన సహకారమును అభివృద్ధి చేయుట.
- వ్యవసాయ విస్తరణ నిర్వహణ పద్ధతులను అన్ని స్థాయిలో ఎదురయ్యే అడ్డంకులను పరిశీలించుట.
- వ్యవసాయ విస్తరణ సేవలను ఫలవంతం చేయుటకు తగిన నిర్వహణ, సాధనాలను ప్రోత్సహించుట మరియు అభివృద్ధి చేయుట
- విస్తరణ సిబ్బంది యొక్క కౌశల్యాన్ని పెంపొందించుటకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించుట.

## శిక్షణా కార్యక్రమాలు :

'సమేటి' వివిధ రకాలైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. వీటిల్లో సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, యాజమాన్య శిక్షణా కార్యక్రమాలు ప్రధానమైనవి. ఇవేగాక ఇతర పరిసరాలలో నిర్వహించే శిక్షణా తరగతులు, అదే విధంగా వ్యవసాయ శాఖ కమిషనరు మరియు డైరెక్టరు వారి ఆదేశాల మేరకు శాఖకు సంబంధించిన వివిధ పథాకాలపై కూడా శిక్షణా తరగతులు, వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించబడును.

## 2017-18 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక :

'అకడమిక్ కమిటీ' సమావేశంలో ఇచ్చిన వివిధ రకాలైన సూచనలు విస్తరణ సిబ్బంది అవసరాలు, సమావేశాల్లో పాల్గొన్న సిబ్బంది నుంచి వచ్చిన స్పందనలు, రైతు శిక్షణా కేంద్రాల నుంచి వచ్చిన సూచనలు, పంటల ఉత్పత్తి సాంకేతికతలో ఇటీవల కాలంలో వచ్చిన నూతన పోకడలను దృష్టిలో ఉంచుకొని శిక్షణా కార్యక్రమాలను రూపొందిస్తారు.

ఈ శిక్షణా కార్యక్రమాలను, వాటి క్యాలెండర్‌ను రూపొందించేటప్పుడు సమేటి బోధనా సిబ్బంది ఇచ్చిన తగు సూచనలను కూడా పరిగణలోకి తీసుకొంటారు. అందరి క్షేత్రస్థాయి అధికారులను పాల్గొనేలా చేస్తూ, వారి అభిప్రాయాలను కూడా విశ్లేషించి తగిన అవసరాల మేరకు శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుంది.

సంవత్సరపు శిక్షణా తుది క్యాలెండర్‌లను 'అకడమిక్ కమిటీ' సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు, వ్యవసాయశాఖ సంచాలకులు ఆంధ్రప్రదేశ్,గుంటూరు వారి అనుమతితో తయారు చేస్తారు.

సేంద్రియ వ్యవసాయం, పొలంబడి మరియు ఇతర ఉప పథకాలైన అపరాలు మరియు పోషక ధాన్యాల ఉత్పత్తి సాంకేతికతల వంటి వాటి మీద శిక్షణా కార్యక్రమాన్ని 2017-18 సంవత్సరపు శిక్షణా కాలెండర్‌లో పొందుపరచడమైనది. జిల్లాకు ఇద్దరు అధికారుల చొప్పున మొత్తం ప్రతి శిక్షణా కార్యక్రమానికి గరిష్టంగా 26 మంది పాల్గొనేలాగా నిర్ణయించడమైనది.

వ్యవసాయ శాఖ నుండి 416 మంది అధికారులకు సాంకేతిక శిక్షణా కార్యక్రమాలను, వ్యవసాయ, దాని అనుబంధ శాఖల నుండి 312 మంది అధికారుల యాజమాన్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహించుటకై ప్రతిపాదించడమైనది. సాంకేతిక శిక్షణా కార్యక్రమాల నిర్వహణకై రూ. 36,00,000 అదే విధంగా యాజమాన్య శిక్షణా కార్యక్రమాల నిర్వహణా నిమిత్తం రూ. 27,00,000 మొత్తం అవసరం అవుతుంది. వీటితో పాటుగా వ్యవసాయ సంచాలకులు వారి ఆదేశాల మేరకు శాఖకు చెందిన వివిధ పథకాలపై అవగాహన నిమిత్తం వ్యవసాయ అధికారుల అవసరాలకు తగినట్లుగా జరిగే వివిధ వర్క్‌షాప్‌లు, మేధోమథనంతో జరిగే ఇష్టాగోష్టిల వంటి ఇతర శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుంది.

**2017-18 సం॥లో ప్రతిపాదించబడిన సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు**

| క్రమ. సంఖ్య | కార్యక్రమము పేరు | కాల వ్యవధి |
|---|---|---|
| 1. | ఖరీఫ్ పంటల ఉత్పాదకతల (ఇన్‌పుట్) నాణ్యత నియంత్రణ (జీవ ఉత్పత్తుల ప్రాధాన్యతతో) | 3రోజులు |
| 2. | ఖరీఫ్ పంటల ఉత్పాదకతల(ఇన్‌పుట్) నాణ్యత నియంత్రణ | 3రోజులు |
| 3. | కాయ మరియు చిరుధాన్యా పంటల సమగ్ర యాజమాన్యము | 3రోజులు |
| 4. | అపరాలు మరియు నూనె విత్తనాల పంటల సమగ్ర యాజమాన్యము | 3రోజులు |
| 5. | వాణిజ్య పంటల సమగ్ర యాజమాన్యము | 3రోజులు |
| 6. | ప్రధాన పంటలలో నీటి యాజమాన్యము (సూక్ష్మ నీటి పారుదల మరియు రైన్‌గన్‌ల ప్రాధాన్యత | 3రోజులు |
| 7. | జన్యుమార్పిడి పంటలు - ఎదుర్కొనవలసిన సవాళ్ళు | 3రోజులు |
| 8 | లాభసాటి వ్యవసాయంతో యాంత్రీకరణ ప్రాధాన్యత | 3రోజులు |

| | | |
|---|---|---|
| 9 | కోతల అనంతరం వాడు సాంకేతిక మరియు వ్యవసాయ పంటల విలువలను పెంచుట | 3రోజులు |
| 10 | వాతావరణ మార్పులు, జీవవైవిధ్యము పై వాటి ప్రభావము | 3రోజులు |
| 11 | భారత వ్యవసాయము పై సహజ విపత్తుల ప్రభావము, అత్యవసర ప్రణాళిక మరియు పంటల భీమా | 3రోజులు |
| 12 | ప్రధాన పంటల యొక్క విత్తనాల ఉత్పత్తి సాంకేతికత | 3రోజులు |
| 13 | వర్షాధారిత వ్యవసాయములో పంట ఉత్పత్తి సాంకేతికత | 3రోజులు |
| 14 | మృతికా (సాయిల్) ఆరోగ్య సంరక్షణ | 3రోజులు |
| 15. | రబీ పంటల ఉత్పాదకతల (ఇన్‌పుట్) నాణ్యత నియంత్రణ (జీవ ఉత్పత్తుల ప్రాధాన్యాతతో) | 3 రోజులు |
| 16 | రబీ పంటల ఉత్పాదకతల (ఇన్‌పుట్) నాణ్యత నియంత్రణ | 3 రోజులు |

**2017-18 సం॥నికి ప్రతిపాదించబడిన యాజమాన్య శిక్షణా కార్యక్రమాలు**

| క్రమ. సంఖ్య | కార్యక్రమము పేరు | కాల వ్యవధి |
|---|---|---|
| 1. | వ్యవసాయ మార్కెట్‌తో రైతుల అనుసంధానము | 3 రోజులు |
| 2. | రైతుల వ్యవసాయ ఉత్పత్తుల సంస్థలు - సమస్యలు మరియు సవాళ్ళు. | 3 రోజులు |
| 3. | జెండర్ సమస్యలు మరియు అభివృద్ధితో సాంకేతిక | 3 రోజులు |
| 4. | విస్తరణ అధికారులకు పని చేయుటలో విలువల పెంపుదల | 3 రోజులు |
| 5. | విస్తరణ సిబ్బందికి నిర్వహణ నైపుణ్యత పెంపుదల | 3 రోజులు |
| 6. | విస్తరణ సంస్కరణలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యము | 3 రోజులు |
| 7. | కార్యాలయ నిర్వహణ మరియు ఎకౌంట్లు | 3 రోజులు |
| 8. | వ్యవసాయంలో నిరంతర పంపిణీ నిర్వహణ | 3 రోజులు |
| 9. | వ్యక్తిగత పరిశీలన ద్వారా స్వయం యాజమాన్యము | 3 రోజులు |
| 10. | జెండర్ నిధులతో మహిళలకు వ్యవసాయ ప్రధాన స్రవంతిలోనికి తీసుకొని వచ్చుట | 3 రోజులు |
| 11 | వ్యవసాయ విస్తరణలో ఐ.సి.టి.ల వినియోగము | 3 రోజులు |
| 12. | పరిపాలన మరియు సర్వీసులకు పంబంధించిన విషయాలు | 3 రోజులు |

## వ్యవసాయ విస్తరణ యాజమాన్య పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా - పి.జి.డి.ఎ.ఇ.ఎం :

సమేతి వ్యవసాయ విస్తరణా యాజమాన్యంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అను ఒక సంవత్సరం దూర విద్య ద్వారా సాగే కోర్సునకు సంబంధించిన తరగతులు మరియు పరీక్షలను మేనేజ్, (MANAGE) హైదరాబాద్ వారి సహకారంతో 2007 సంవత్సరంనుండి నిర్వహిస్తూ, నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. ఈ కోర్సు 2007 సంవత్సరంలో మేనేజ్ (MANAGE) హైదరాబాద్ వారిచే ప్రారంభించబడి కేంద్ర వ్యవసాయ సహకార మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి సౌజన్యంతో నిర్వహింపబడుతోంది.

ఈ కోర్సును ప్రారంభించుటలోని ముఖ్య ఉద్దేశ్యాలు ఈ విధంగా ఉన్నాయి.

- ❖ విస్తరణాధికారుల సాంకేతికత మరియు యాజమాన్య అంశాల్లో పోటీతత్వాన్ని పెంచుట.
- ❖ వ్యవసాయ విస్తరణ రంగంలో గల నూతన విషయాల మీద విస్తరణాధికారులలో అవగాహన పెంపొందించుట.
- ❖ విస్తరణాధికారులకు స్వయంగా పాల్గొని భాగస్వామ్య నిర్ణయాలు తీసుకునేలా నూతన సాంకేతిక పద్ధతులు మరియు పనిముట్లు (సాధనాలు)ను సమకూర్చుటకు.
- ❖ వ్యవసాయ ఉత్పత్తుల విలువ శృంఖలాలు పెంపొందిచుటకై వివిధ విస్తరణ నమూనాలను అభివృద్ధి పరచుట.

## 'దేశీ' DAESI కార్యక్రమము :

మేనేజ్ (MANAGE) హైదరాబాద్ వారిచే వ్యవసాయ విస్తరణ సేవలకై, సంబంధిత వ్యాపారుల కొరకు ప్రారంభించిన డిప్లొమా కోర్సుయే 'దేశీ'. ఇది ఒక సంవత్సరం పాటు సాగే కోర్సు. విస్తరణ సేవలలో వీరియొక్క స్థానానికి పెంచుటకు సమేటిని రాష్ట్రస్థాయి నోడల్ ఏజెన్సీగా గుర్తించి దాని ద్వారా నిర్వహింపబడును.

ఈ డిప్లమా కోర్సు రుసుము రూ. 20,000 ఇప్పటి వరకు దీని మొత్తాన్ని ఈ కోర్సు చేస్తున్న వ్యాపారులే భరించే వారు. ప్రస్తుతం మారిన మార్గదర్శకాల ప్రకారం దీనిలో 50 % అనగా రూ. 10,000 మాత్రమే ఈ కోర్సుచేయు వ్యాపారులు భరించవలసి ఉంది. మిగిలిన 50 % (రూ. 10,000)ను సమేటి, ఆంధ్రప్రదేశ్ ద్వారా మేనేజ్ (MANAGE) హైదరాబాద్ వారికి వ్యవసాయ మరియు సహకార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు సమకూర్చును.

రాష్ట్ర స్థాయిలో 'దేశి'ని ఆచరణలో పెట్టుటకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమేటి, ఆంధ్రప్రదేశ్ నోడల్ ఏజెన్సీగా ఉంటూ జిల్లా స్థాయిలో దీనిని ఆచరణాత్మకంగా చేయుటకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ATMA) పనిచేయును. జిల్లాల్లో 'దేశీ' కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ కళాశాలలు మరియు ఇతర నోడల్ శిక్షణా సంస్థలు (మేనేజ్ ద్వారా గుర్తింపబడిన), జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్లు నియమిత సదుపాయ కర్తల ద్వారా అమలు చేస్తారు.

ప్రతీ 'దేశీ' కోర్సు బ్యాచ్‌నందు 40 మందికి తక్కువ కాకుండా మరియు 50 మందికి మించకుండా అభ్యర్థులు ఉండవలెను. ప్రతీ అభ్యర్థి 10వ తరగతి అభ్యసించి ఉత్తీర్ణుడై ఉండవలెను. ఈ ఏడాదిపాటు సాగే కోర్సులో ప్రతీ ఆదివారం / మార్కెట్ సెలవు దినమునందు 40 అధ్యయన తరగతులు మరియు 8 క్షేత్ర సందర్శనలు పూర్తి చేయవలెను. ఈ కోర్సుకు సంబంధించిన పాఠ్యాంశములు మరియు ఇతర విషయాలు శిక్షణ పొందుతున్న వ్యాపారస్తులకు మరియు మేనేజ్ వారు ఇచ్చిన పాఠ్యాంశ ప్రణాళిక రూపంలో తయారు చేసి వారికి అందింపబడును.

పైన పేర్కొనబడిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా పరీక్షలు, క్విజ్ పోటీలు, అర్ధసంవత్సర మరియు సంవత్సరాంత అధ్యయన పరీక్షలు మరియు ప్రయోగాలు నిర్వహించబడును. ఈ కోర్సును నిర్వహించు సంస్థకు వాయిదాల పద్ధతిలో సమేటి నిధులు విడుదల చేయును. దీనికోసం, డైరెక్టరు, సమేటి, ఆంధ్రప్రదేశ్ వారి పేరున ఒక ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవబడి ఉంది. దానిలో వ్యాపారస్థులు తాము చెల్లించిన కోర్సు రుసుమును మరియు అంతే నగదును వ్యవసాయశాఖ, భారత ప్రభుత్వం వారినుండి మేనేజ్ వారి ద్వారా వచ్చిన నగదును జమచేయబడును.

ఈ ' కోర్సు' నిర్వహణకై ఒక అవగాహన ఒప్పందాన్ని, ఈ కోర్సు నిర్వహించే సంస్థ, ఆ జిల్లా 'ఆత్మ' ప్రాజెక్టు డైరెక్టరుకు వారు కుదుర్చుకోవలెను. ఇందుకోసం, తదుపరి, డైరెక్టరు, సమేటి, ఆంధ్రప్రదేశ్ వారి సంతకమును కూడా తీసుకోవలెను.

# సారాంశము

## సాంకేతిక శిక్షణ :

1. 2017-18 సం॥లో ప్రతిపాదించబడిన 16 సాంకేతిక శిక్షణలు 26 మందితో 3 రోజులు
2. 3 రోజులు ప్రతి శిక్షణా కార్యక్రమానికి అవసరమైన బడ్జెట్ ( రూ. 2,25,000/-)
3. 3 రోజుల కొరకు 16 శిక్షణా కార్యక్రమాలు

   అవసరమైన బడ్జెట్ (16 × రూ. 2,25.000) 36,00,000.00

**మొత్తము : రూ. 36,00,000.00**

## యాజమాన్య శిక్షణ :

1. 2017-18 నకు ప్రతిపాదింపబడిన యాజమాన్య శిక్షణలు 26 మందితో 3రోజులు కొరకు 12 శిక్షణలు
2. 3 రోజుల ప్రతి శిక్షణా కార్యక్రమానికి అవసరమైన బడ్జెట్ రూ. 2,25,000
3. 2017-18 సం॥నకు 12 శిక్షణలకు అవసరమైన బడ్జెట్(12×2,25,000)

**మొత్తము : రూ. 27,00,000**

# సారాంశము

| | | |
|---|---|---|
| 1. | సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు కావలసిన బడ్జెట్ | రూ. 36,00,000.00 |
| 2. | యాజమాన్య శిక్షణా కార్యక్రమాలకు కావలసిన బడ్జెట్ | రూ. 27,00,000.00 |
| | **మొత్తము :** | **రూ. 63,00,000.00** |

రూ. 63,00,000/- (అరవై మూడు లక్షల రూపాయలు మాత్రమే)

# ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల - షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక

1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల ఉపప్రణాళిక చట్టం 2013 (నిధుల ప్రణాళిక, కేటాయింపులు మరియు నిధుల వాడుక) చట్టం సంఖ్య.1 క్రింద ప్రవేశపెట్టింది.

2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు షెడ్యూలు కులముల జనాభా 17.1 శాతం ఉండగా, 5.53 శాతం షెడ్యూలు తెగల జనాభా ఉన్నట్లుగా 2010-11 జనాభా లెక్కల ప్రకారం గుర్తించడమైనది. వీటిలో ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు (5 పూర్తి మరియు 2 సగం మండలాలు) కూడా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం, 2014 ప్రకారం ఆంధ్రప్రదశ్‌లో చేర్చబడ్డాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రణాళిక పథకాలలో మరియు బడ్జెట్ అంచనాలలో ఆయా జనాభా శాతం ప్రకారం పై చట్టం క్రింద కేటాయింపులు జరుపబడ్డాయి.

3 ఇందులో భాగంగా షెడ్యూల్ కులాలు మరియు తెగల అభివృద్ధి కొరకై రాష్ట్ర కౌన్సిల్ సమావేశము రాష్ట్ర ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో షెడ్యూలు కులాల మరియు తెగల అన్ని ప్రధాన నిర్ణయములకొరకై రాష్ట్రప్రభుత్వ నిర్ణయాలలో సలహాలు ఇవ్వబడతాయి.

4 జిల్లా కలెక్టరుగారి ఆధ్వర్యంలోగల జిల్లా పర్యవేక్షణ కమిటీకి కూడా సలహాలు, సూచనలు ఇవ్వబడతాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు పథకం వారీగా, గ్రామ పంచాయితీ వారీగా మరియు లబ్దిదారువారీగా లభించిన భౌతిక మరియు ఆర్థిక లబ్ది వివరాలను ఎప్పటికప్పుడు వెబ్ పోర్టల్ నందు పొందుపరుస్తారు. తద్వారా ఆయా పథకాలను సమన్వయం చేయడమే కాకుండా, పథకం అమలు, ఖర్చు వివరాలు మరియు పథకం ద్వారా లభించిన ఫలితాల్ని అంచనా వేయడానికి వీలవుతుంది.

5 2017-18 సంవత్సరంలో షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగలు ఉపప్రణాళిక క్రింద రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక మరియు కేంద్ర సహాయ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక పథకాల క్రింద 26138.95 లక్షలు మరియు 8597.68లక్షల రూపాయలు వరుసగా ఆ రెండింటికి కేటాయించబడ్డాయి.

6 ఈ చట్టం ముఖ్యంగా షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల రైతుల అభివృద్ధిని రాబోయే 10 సంవత్సరాలలో ఆర్థికపరంగా, సామాజిక పరంగా, విద్యాపరంగా తీర్చిదిద్ది, తద్వారా వారికి సమాజంలో సమాన గుర్తింపు, తగిన హోదా కల్పించి మిగిలిన సామాజిక వర్గాలవారితో సమం చేయడానికి నిర్దేశించబడింది.

7 షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగలలోని వర్గాలలోని వెనుకబాటుతనాన్ని తగ్గించడం ద్వారా ఆయా పథకాలు ఆర్థికంగా పునరుజ్జీవింపబడతాయి.

8 ఈ షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల ఉపప్రణాళిక అమలుతీరు, అభివృద్ధిని సాంఘిక సంక్షేమ శాఖ మరియు షెడ్యూలు తెగల అభివృద్ధి శాఖామాత్యులుగారి ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరుగుతుంది.

9 వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు వీలుగా వ్యవసాయ పనిముట్లు రాయితీని 50 నుండి 70 శాతం వరకు పెంచడం ద్వారా ఎక్కువ మంది షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల రైతులు లబ్ధి పొందేందుకు వీలు కల్పించారు.

## ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల ప్రకారం

| | | |
|---|---|---|
| 1. | మొత్తం ఆంధ్రప్రదేశ్ జనాభా | 4,93,86,799 |
| 2. | షెడ్యూలు కులాల జనాభా | 84, 45,398(17.1%) |
| 3. | షెడ్యూలు తెగల జనాభా | 27, 39,919(5.53%) |
| 4. | మొత్తం రైతుల సంఖ్య | 76,21,118 |
| 5. | షెడ్యూలు కులాల రైతుల సంఖ్య | 7,13,038 |
| 6. | షెడ్యూలు తెగల రైతుల సంఖ్య | 3,87,053 |
| 7. | మొత్తం సాగు చేయబడుచున్న విస్తీర్ణం (హెక్టార్లలో) | 80,96,441 |
| 8. | షెడ్యూలు కులాల రైతులు సాగు చేయుచున్న విస్తీర్ణం (హెక్టార్లలో) | 51,29,32 |
| 9. | షెడ్యూలు తెగల రైతులు సాగు చేయుచున్న విస్తీర్ణం (హెక్టార్లలో) | 47,74,32 |
| | సరాసరి విస్తీర్ణం (హెక్టార్లలో) | |

## 2017-18 సంవత్సరానికి వ్యవసాయ బడ్జెట్ అంచనాలు

(రూ. లక్షలలో)

| క్ర.సం | పథకము పేరు | 2017-18 బడ్జెట్ అంచనాలు | | |
|---|---|---|---|---|
| | | కేంద్ర వాటా | రాష్ట్ర వాటా | మొత్తం |
| I | **రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక పథకాలు** | | | |
| 1 | చంద్రన్న రైతు క్షేత్రాలు | 0 | 1723.76 | 1723.76 |
| 2 | భూసార మరియు నీటి సంరక్షణా కార్యక్రమాలు | 0 | 991.00 | 991 |
| 3 | ఐటి ప్రోత్సాహక కార్యక్రమాలు - సబ్బందికి టాబ్స్ మరియు ఇతర పరికరాల పంపిణీ | 0 | 483.91 | 483.91 |
| 4 | ఎరువులు, గిడ్డంగుల యొక్క నిల్వఖర్చు, దాని పై వడ్డీ మొ॥ | 0 | 500.00 | 500 |
| 5 | వ్యవసాయ యాంత్రీకరణ | 0 | 14663.11 | 14663.11 |
| 6 | విస్తరణ | 0 | 6194.39 | 6194.39 |
| 7 | సమగ్ర పోషక యాజామాన్యం | 0 | 6091.40 | 6091.4 |
| 8 | పావలా వడ్డీ పథకము | 0 | 500.00 | 500 |
| 9 | పొలంబడి | 0 | 155.50 | 155.5 |
| 10 | వ్యవసాయ శాఖకు భవనాలు | 0 | 500.00 | 500 |
| 11 | ఆంధ్రప్రదేశ్‌లో సేంద్రియ మరియు సహజ వ్యవసాయంలో ఆచరణీయ వ్యవసాయ జీవనోపాధి సృష్టి | 0 | 139.32 | 139.32 |
| | **రాష్ట్ర అభివృద్ధి పథకాల మొత్తము** | **0** | **31942.39** | **31942.39** |
| II | **క్రొత్త పథకాలు 2017-18** | | | |
| | **ఐఎఫ్‌డి ద్వారా ఆంధ్రప్రదేశ్ కరువు నివారణ పథకము** | | | |
| | పర్యావరణ సహేతుక వ్యవసాయం ద్వారా రైతు సంక్షోభం మరియు కరువు నివృత్తి | 0 | 10000 | 10000 |
| III | **కేంద్ర సహాయ రాష్ట్ర ప్రణాళిక పథకాలు** | | | |
| 1 | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్.కె.వి.వై) | 20651.00 | 13767.00 | 34418.00 |
| 2 | జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్.ఎఫ్.యస్.యమ్) | 5059.17 | 3372.77 | 8431.94 |
| 3 | నూనెగింజలు, ఆయిల్‌పామ్ జాతీయ మిషన్ -1 (ఎన్‌యంఓఓపి) | 1299.99 | 866.66 | 2166.65 |
| 4 | **వ్యవసాయ విస్తరణ సాంకేతిక జాతీయ మిషన్ (ఎన్‌యంఎఇటి)** | | | |
| | ఎ) i) వ్యవసాయ విస్తరణ పై ఉప మిషన్ (ఎస్‌యంఎఇ) | 1946.95 | 1297.97 | 3244.92 |
| | ii) జాతీయ ఇ- గవర్నెన్స్ పథకం - వ్యవసాయం (ఎన్ఇజిపిఎ) | 600.00 | 400.00 | 1000.00 |
| | బి) వ్యవసాయ యాంత్రీకరణ పై ఉప మిషన్ (యస్‌యంఎయం) | 8837.40 | 5891.60 | 14729.00 |
| | సి) విత్తనాలు మరియు విత్తే సాధనాలపై ఉప మిషన్ (యస్‌యంయస్‌పి) | 1100.00 | 733.33 | 1833.33 |
| | డి) సస్యరక్షణ మరియు ప్లాంట్ క్వారంటైన్ పై ఉప మిషన్ (యస్‌యంపిపి) | 300.00 | 200.00 | 500.00 |
| | **ఎన్‌యంఎఇటి మొత్తం** | **12784.35** | **8522.90** | **21307.25** |
| 5 | **సుస్థిర వ్యవసాయం పై జాతీయ మిషన్ (ఎన్‌యంయస్ఎ)** | | | |
| | ఎ) వర్షాధార ప్రాంత అభివృద్ధి (ఆర్ఎడి) | 1700.00 | 1133.33 | 2833.33 |
| | బి) 1) భూసార ఆరోగ్య యాజామాన్యం (యస్‌హెచ్‌యం) | 480.00 | 320.00 | 800.00 |
| | 2) సాయిల్ హెల్త్ కార్డు పథకము (యస్‌హెచ్‌సి) | 1080.00 | 720.00 | 1800.00 |
| | **ఎన్‌యంయస్ఎ మొత్తం** | **3260.00** | **2173.33** | **5433.33** |
| 6 | పరంపరాగత కృషి వికాస్ యోజన (పికెవివై) | 1825.21 | 1216.80 | 3042.01 |
| 7 | ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (పియంఎఫ్‌బివై) | 9648.26 | 17200.00 | 26848.26 |
| | **కేంద్ర ప్రభుత్వ సహాయంచే అమలు పరచబడు రాష్ట్ర అభివృద్ధి పథకాల మొత్తం** | **54527.98** | **47119.46** | **101647.44** |
| | **ప్రణాళిక మొత్తము (I +II+ III )** | **54527.98** | **89061.85** | **143589.83** |
| IV | **ప్రణాళికేతర** | | | |
| | **ఎ) ప్రణాళికేతర పథకాలు** | | | |
| 1 | రైతులకు విత్తనాల పంపిణీ | 0 | 22000.00 | 22000.00 |
| 2 | రైతులకు వడ్డీలేని ఋణాలు | 0 | 17200.00 | 17200.00 |
| 3 | వ్యవసాయ ఋణ ఉపశమన పథకం | 0 | 360000.00 | 360000.00 |
| | ప్రణాళికేతర క్రింద ఇతరములు | 0 | 36337.47 | 36337.47 |
| | **ప్రణాళికేతర** | **0** | **435537.47** | **435537.47** |
| | **పై అన్నింటి మొత్తం** | **54527.98** | **524599.32** | **579127.30** |